# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.
Janam Reporter
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948



సంపుటి: 01 | సంచిక: 179 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | మంగళవారం, 22 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వేల రూ: 05/-

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad


## అమరవీరుల కుటుంబాలకు

# రూ.కోటి పరిహారం

- రాష్ట్రాభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం
- అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు
- అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి, ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.1 కోటి 25 లక్షలు పరిహారం ఇస్తామని సీఎం హామీ



అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులకు సీఎం నివాళులర్పించారు. అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే

- రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదు
- సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని
- సమానత్వం అన్న భావన ఉంటుంది
- లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించన ఎంపీ సుబ్రమణియం స్వామి



## అయోధ్య వివాద పరిష్కారం కోసం దేవుడ్ని ప్రార్థించా..

- జస్టిస్ చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- విశ్వాసం ఉంటే దేవుడు మార్గాన్ని చూపిస్తాడు
- తరుచూ కేసులు వస్తుంటాయి
- కానీ కొన్ని పరిష్కారం చూపలేనంత క్లిష్టంగా ఉంటాయి




## జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం

- ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..
- విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్
- జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం
- ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం.
- కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చింది నిరుద్యోగులు
- ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు
- ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం

## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్

- నలుగురు నక్సల్స్ హతం
- పోలీస్ సీ60 కమెండో టీమ్, సీఆర్‌పీఎఫ్ బృందం ఈ ఆపరేషన్
- కొప్రి అడవుల్లో నక్సలైట్లు సంచరిస్తున్నట్టు పోలీసులకు ఇంటెలిజెన్స్ సమాచారం





## పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేస్తారా?

- చేతులు జోడించి డీజీపీని అభ్యర్థించిన సీఎం నితీశ్
- పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను వేగవంతం చేయాలి
- పోలీస్ శాఖలో మహిళల సంఖ్యను 35 శాతానికి పెంచాలి
- శాంతిభద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో హోం శాఖ కార్యదర్శి, డీజీపీని కోరిన సీఎం నితీశ్ కుమార్

# కొత్త అధ్యక్షుడు ఎవరు

బండి సంజయ్ మంచి ఊపు మీద ఉన్నప్పుడు ఆయనను తొలగించి కిషన్ రెడ్డికి బాధ్యతలిచ్చారు.

కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రమాణాలు చేశాక కొత్త అధ్యక్షుడు వస్తారేమో అనుకన్నారు.

ఈ క్రమంలో అంతర్గత కలహాలు మాత్రం మీడియాకు ఎక్కుతున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ బీజేపీ చుక్కాని లేని నావలా నడుస్తోంది. బండి సంజయ్ మంచి ఊపు మీద ఉన్నప్పుడు ఆయనను తొలగించి కిషన్ రెడ్డికి బాధ్యతలిచ్చారు. అప్పుడూ కిషన్ రెడ్డి కేంద్ర మంత్రే.. ఇప్పుడూ కేంద్రమంత్రే. ఆయన అప్పట్నుంచి పార్టీని పట్టించుకోలేకపోతున్నారు. మూడో సారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి , బండి సంజయ్ ప్రమాణాలు చేశాక కొత్త అధ్యక్షుడు వస్తారేమో అనుకన్నారు. కానీ నెలలు గడుస్తున్నా హైకమాండ్ అధ్యక్షుడ్ని నియమించలేకపోయింది. పార్టీ కూడా స్తబ్దుగా మారిపోయిది. ఈ క్రమంలో అంతర్గత కలహాలు మాత్రం మీడియాకు ఎక్కుతున్నాయి. గ్రేటర్‌లో 48 కార్పోరేటర్ సీట్లు గెలిచిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఒక్క సీటే ఎందుకు గెలిచిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గళమెత్తడం బీజేపీలో సంచలనం అయింది.



## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి

- వాస్తవాధీన రేఖ వద్ద పెట్రోలింగ్..
- భారత్, చైనా మధ్య కుదిరిన డీల్
- రెండు దేశాల సరిహద్దుల మధ్య ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని వారాల నుంచి చర్చలు



# జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

**జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..**

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధం..

563 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నా లు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు.

తమ వంతు పోరాడుతాం..

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ప్రభుత్వానికి ఇంత బేషజం ఉండొద్దు. హైకోర్టులో సమర్థవంతమైన న్యాయవాదులను నియమించి తమ వంతు పోరాడుతాం. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పని హైకోర్టులో రుజువు చేపిస్తామన్న విశ్వాసం మాకుందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఆ ఒక్క నిర్ణయం ప్రజల ఆర్థిక స్థితిని ఇబ్బందుల్లో పడేస్తుంది..

**విద్యుత్ బిల్లుల పెంపు ఆలోచనపై కేటీఆర్ సీరియస్**

## సరిహద్దుల వివాదంలో కీలక పురోగతి..

ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు తమకు సమాచారం అందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్ గారిని కలిసి కోరామని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలను10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని అన్నారు. ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని.. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితిని ఇబ్బందుల్లోకి నెడుతుందని వ్యాఖ్యానించారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుందని అన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన. పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయడమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉందని తెలిపారు. ఫాక్స్ కాన్ సంస్థ కూడా తమ విస్తరణకు సంబంధించి ఏమీ చెప్పటం లేదన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారు.. కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయని తెలిపారు. ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై కూడా ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కమ్‌లు చార్జీలు ప్రతిపాదించాయని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీలు 12 వందల కోట్లు కావాలంటే అప్పుడు కేసీఆర్.. తామే భరిస్తామని చెప్పి ప్రజల మీద ఆ భారం పడనీయలేదని అన్నారు. విద్యుత్‌ను తాము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదని.. అది సామాన్యుడి జీవితంలో దైనందిక అవసరమని భావించామని తెలిపారు. అందుకే రాష్ట్రంలోని రైతులకు ఉచిత విద్యుత్ అందించామని.. 24 గంటల కరెంటు ఇచ్చామని పేర్కొన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశామన్నారు.

రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లామని తెలిపారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని అన్నారు. విద

్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉన్నదని అన్నారు. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్‌లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చామని.. ఈ ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుందని తెలిపారు. అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్ ను కోరామని పేర్కొన్నారు. ఈ నెల 23న పబ్లిక్ హియరింగ్ లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్ లో మా వాదనలు వినిపిస్తామని చెప్పారు.

మా సోషల్‌మీడియాను ఏదో చేయడం కాదు..

**చేతనైతే శాంతి భద్రతలు కాపాడండి.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం**

జర్నలిస్టులను అవమానించానంటూ తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జర్నలిస్టులకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిందే బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో యాజమాన్యాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ.. జర్నలిస్ట్ లు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని.. వారంటే బీఆర్ఎస్ కు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. జర్నలిస్టులను నేను

# అమరులైన పోలీస్ కుటుంబాలకు రూ.కోటి పరిహారం

-మొదటిపేజీ తరువాయి

స్ఫూర్తిని నింపుతున్నాం..కె.ఎస్.వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది..నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారు.. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది..దేశంలోని పోలీస్ వ్యవస్థ కు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది..సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి.. సైబర్ క్రైమ్స్ లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు..క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు..సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.పంజాబ్ లో యువత డ్రగ్స్ కు బానిస అయ్యారు.. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది.. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది.. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారు.. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ను ఏర్పాటు చేసి డ్రగ్స్ ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం..నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది..డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది..హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది..ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి..భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి.ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం..వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు.. నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు..నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు.. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు..ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారు .. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి.. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..బాధితులతోడ్లీగా డాలి..పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నాం.విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం.. పోలీసు పిలల భవిష్యత్తు కు



జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహరించాలి..పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి..విధి నిర్వాహణ లో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం..పోలీసులపైన నాకు ప్రత్యేక అభిమానం ఉంది.. ఆత్మగౌరవంతోబతుకుదాం..పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలి.. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి...పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి..ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి..

**అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం :**

శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.

"పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతినిధుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. స్త్రస్త్ర

## దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కొత్తగూడెంలో మహిళా ర్యాలీ కొత్త వెలుగులకు మార్గం కావాలని బృందా కారత్ సూచించారు. దేశంలో మైక్రో ఫైనాన్స్ ఇతర రుణ సంస్థల వేధింపులను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితులకు న్యాయం సైతం అందటం లేదని, దోషులకు శిక్షలు నామమాత్రమేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై వివక్ష, రాజ్యాంగంపై దాడి, అధిక ధరలతో పెను భారమవుతోందని చెప్పారు. జమిలీ ఎన్నికలు కాదు, జనాభాలో సగం మహిళలు, 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని బృందా కారత్ కోరారు.

**మహాసభలకు కొత్తగూడెం పట్టణం ముస్తాబు...**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర నాలుగో మహాసభలకు భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం ఈ మహాసభలు. ప్రారంభమయ్యాయి.. ఈ సందర్భంగా ఐద్వా జెండాలు, తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్లను అలంకరించారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుంచి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుంచి ప్రతిల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళా అమరవీరుల ఫొటోలతో అలంకరణ చేశారు. ఈ మహాసభలకు తెలంగాణ వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ బహిరంగసభకు దేశవ్యాప్తంగా పలు మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకరత్, ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే. శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం, దావేలే వంటి ముఖ్యనేతలు విచ్చేశారు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింస, వేధింపులు, కేంద్ర ప్రభుత్వ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలన్నింటినీ ఈ మహాసభల్లో నాయకులు ప్రజలకు వివరించారు. మహాసభల నిర్వహణ కోసం ఇప్పటికే ప్రజా సంఘాల నాయకులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ మహాసభల విజయవంతానికి కృషి చేయాలని ఐద్వా నాయకులు కోరారు.

## కొత్త అధ్యక్షుడు ఎవరు

ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనుకున్న పరిస్థితి నుంచి బీజేపీ 8 సీట్లకేపరిమితవడానికి కారణం ఏమిటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయకపోవడానికి బాధ్యులు ఎవరో తేల్చాలని ?యనంటున్నారు. ఆయన ఎవరిని టార్గెట్ చేశారన్న చర్చ జరుగుతోంది. మరో నేత ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బీజేపీ ఆఫీసులో కాకుండా ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టారు. పార్టీ కార్యాలయం, అసెంబ్లీ ఎల్పీలో ఆయనకు చాన్స్ ఇవ్వలేదని అందుకే ప్రెస్ క్లబ్‌లో పెట్టారని చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎంపీ అర్వింద్, డీకే అరుణ తదితరులు పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు గడిచి దాదాపు 10 నెలలు అవుతున్నా కొత్త అధ్యక్షుడిని నియమించికపోవడంతో పార్టీల్లో స్తబ్దత ఏర్పడింది. ఏకాభిప్రాయం కుదరకనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యం అవుతోంది. మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పార్టీకి సమయం ఇవ్వడం సాధ్యం కావడం లేదని.. ఇది పార్టీకి ఇబ్బందిగా మారింది. పార్టీ నాయకత్వం మార్చే వరకు బీజేపీలో విభేదాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు.హైకమాండ్ కు చెందిన వ్యక్తులు పలుమార్లు తెలంగాణ పర్యటనకు వచ్చినా ఓ నాయకుడ్ని ఖరారు చేయలేకపోయారు. నిజానికి కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు చేసిన తర్వాత ఇక ఈటల రాజేందర్ ను అధ్యక్షుడిగా ప్రకటించడానికి రంగం సిద్ధమైపోయిందని అనుకున్నారు. కానీ అదంతా తేలిక కాదని వెంటనే అర్థమైపోయింది. ఆయనకు వ్యతిరేకంగా బలమైన లాబీనే ఉందని స్పష్టమయింది. మల్కాజిగి టిక్కెట్ ఆయనకు రాకుండా చాలా మంది ప్రయత్నించారు. అయితే బీజేపీ పెద్దలతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఆయన టిక్కెట్ తెచ్చుకోగలిగారు. బీసీ సీఎం నినాదం కూడా ఈటలే ఇప్పించారని అంటారు. అంతగా తనపై నమ్మకం పెట్టుకున్న హైకమాండ్ .. తనకు చీఫ్ గా చాన్స్ ఇస్తుందనిఅనుకుంటున్నారు. కానీ పరిస్థితి అలా లేదు. అందుకే ఆయన బీజేపీ పేరుతో కార్యక్రమాలకు పిలుపునివ్వకుండా బీజేపీ ఎంపీగానే ప్రజల్లోకి వెళ్తున్నారు. మూసీ విషయంలో ఆయన సొంతంగానే పర్యటించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అయినా త్వరలో అధ్యక్షుడ్ని నియమించాలని బీజేపీ క్యాడర్ కూడా కోరుకుంటోంది.

## ఆ నలుగురికి ఎన్నికలు పరీక్షే

**కరీంనగర్ :** లోక్‌సభ ఎన్నికల తరువాత.. తెలంగాణలో మరో ఎన్నిక రానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే.. ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. గెలిచే అభ్యర్థులపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలకు అత్యంత కీలకంగా మారనున్నాయి. పార్టీలతో పాటు.. నలుగురు నేతలకు మాత్రం ఈ ఎన్నికలు సవాలుగా మారనున్నాయి. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి చివరి వారంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎన్నిక జరుగుతుండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి నలుగురు కీలక నేతలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.. ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉండే మంత్రి శ్రీధర్ బాబు, ఎప్పుడు దూకుడుగా ఉండి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యే మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఈ ఎన్నికలు చాలా కీలకం. ఈ నలుగురు కూడా రాష్ట్రంలో కీలక నేతలుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టారు.ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార పార్టీ ఇక్కడ మెజారిటీ సీట్లు సాధించింది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ రాష్ట్రంలో 8 సీట్లు గెలిస్తే.. ఈ జిల్లాల నుంచే 7 చోట్ల విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం.. బీజేపీదే పైచేయి సాధించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను కమలం పార్టీ గెల్చుకోగా, పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది.ఇప్పుడు మారిన పరిస్థితిల్లో మరోసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతి పరులను ఓటరుగా నమోదు చేయాలని కోరుతున్నారు. ఈ నాలుగు జిల్లాలో ఇప్పటి నుంచే బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే.. వాటిని బయటకు లీక్ చేయడం లేదు

# రాచన్నగూడెం గ్రామ లో పీసా కమిటీ చైర్మన్ ను తొలగించాలి గిరిజనులు డిమాండ్




**జనం రిపోర్టర్ జీలుగుమిల్లి** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామ పంచాయతీరాజ్ పీసా చట్టం 1998 ప్రకారం పీసా కమిటీ చైర్మన్ ని తొలగించాలని ఆ గ్రామానికి చెందిన 60 గిరిజన కుటుంబాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ గ్రామంలో పీసా కమిటీని ఏర్పాటు చేయడానికి పీసా చైర్మన్ సున్నం వరలక్ష్మి, పీసా కార్యదర్శి మాత్రమే ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఎన్నుకోకుండా ఏళ్ల తరబడి ఒక్కరే చైర్మన్ గా వ్యవహరిస్తూ గిరిజన కుటుంబాలకు దక్కాల్సిన సదుపాయాలను గిరిజనేతర తో కలిసి కుమ్మక్కయి సొంత నిర్ణయాలు తీసుకుని ఈ గ్రామంలో ఉన్నటువంటి గిరిజన కుటుంబాలకు అభివృద్ధికి నోచుకోకుండా నేటికీ దోచుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఓ ప్రజా ప్రతినిధి స్థాయిలో ఉండి సాటి గిరిజనులను మోసం చేస్తూ లక్షల రూపాయలను దోచుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పిసా కమిటీ పేరుతో గిరిజనులకు చెందాల్సిన లబ్బిలను ఓ వ్యాపారి కనుసైగల్లో వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం ఇక్కడ ఉన్నటువంటి గిరిజన కుటుంబాలకు భూములను కేటాయించకుండా వ్యాపార సముదాయాలకు రక్త పరీక్ష కేంద్రాలకు, పురుగుమందులు కోట్లకు, కమర్షియల్ కాంప్లెక్స్ లకు, అనుమతు ఇస్తూ ఉన్నారని అన్నారు కనీసం గిరిజన కుటుంబాలు ఉన్నటువంటి పరిసరాల్లో గ్రామీణ రహదారులు నిర్మించాల్సింది ఉన్నప్పటికీ నేటికీ వాటికి దూరంగానే గిరిజనేతర కుటుంబాలకు ఇళ్ళకి వెళ్లడానికి గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో సిసి రహదారులను నిర్మించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నేడు కూటమి ప్రభుత్వం హయాంలో నైనా గిరిజన వాడల్లో సిసి రహదారులు వస్తాయని ఆశపడినప్పటికీ వారి ఆశలకు అడియాశలుగానే నేటికీ ఉండిపోయాయి పీసా కమిటీ తీర్మానాల్లో కమిటీ సభ్యులు లేకుండానే దొంగ సంతకాలను చేస్తూ తీర్మానాలను ఏకపక్షంగా చేస్తున్నారని వారు వాపోయారు ఈ గ్రామంలోని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి ట్రైకార్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామని ఆ గిరిజన కుటుంబాలు చెపుతున్నారు. తక్షణమే ఐటీడీఏ పిఓ జోక్యం చేసుకొని ఈ పీసా కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాచన్నగూడెం ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్ ,పూసం నాగమ్మ ,కోరసా మనీ ముద్దుల విజయ, నారం, తిరుపతమ్మ పూసం కన్నమ్మ, మడకం వెంకట్ లక్ష్మి, పూసం నాగలక్ష్మి, మొడియం వరలక్ష్మి బుద్దుల శ్రీను రవ్వ రమేష్ మొడియం రాముడు బుద్ధుల లాలయ్య మొడియం నాగరాజు బుద్ధుల కృష్ణ మరో 40 మంది కుటుంబంలో పాల్గొన్నారు

# పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా,జగ్గంపేట, జనం రిపోర్టర్,అక్టోబర్ 21:** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ ఈ సోమవారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ విప్పర్ల బాబురావు (బాబ్జి) జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి విప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుధీర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామని ఈ సోమవారం యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, దాపర్తి సీతారామయ్య,గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన వెంకన్న చౌదరి (బాబి) విప్పర్ల వీర్రాజు, సుంకపల్లి రమేష్, ఉప్పలపాట్టి గోపాల్, బోళ్ల సతీష్, అక్కిన ధర్మరాజు, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఏకపక్షంగా వేయడం పై ఎంపీడీవోకు ఫిర్యాదు



అమరచింత (నర్వ) అక్టోబర్ 21 జనం రిపోర్టర్ నారాయణ పేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ నీ ప్రభుత్వ ఆదేశానుసారం అధికారులు గ్రామం లో దండోరా వేయించి గ్రామ ప్రజలు అధికారుల సమక్షంలో చర్చించి చేయవలసిన కమిటీని గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండానే కమిటీ వేసి అధికారులకు సమర్పించిన విషయం తెలుసుకొని , ఈరోజు ఎంపిడిఓ శ్రీనివాసులకు సోమవారం బీజే వైఎం నాయకులువిన్నవించడం జరిగింది. దీని పై విచారణ జరిపి ఎలాంటి సమాచారం లేకుండా వేసిన కమిటీ నీ రద్దు చేసి మళ్ళీ అధికారుల సమక్షంలో గ్రామం లో దండోరా వేయించి గ్రామ ప్రజలు మరియు అధికారుల సమక్షం లో కొత్త కమిటీ వేయాలని వినతి పత్రం ఇచ్చి ఎంపిడిఓ ను కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాదక్షులు వావిళ్ల రవి కుమార్ రెడ్డి బీజేపీ మండల నాయకులు విజయ్ రామ్, బీజేపీ సీనియర్ నాయకులు బాలస్వామి , చాకలి హన్మంతు బూత్ అధ్యక్షులు అయ్యప్ప స్వామి, సభ్యత్వ నమోదు గ్రామ కో - కన్వీనర్ చిన్న .శ్రీనివాసులు చిన్న నర్సింలు, శేఖర్ తదితరుల పాల్గోన్నారు.

# కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కలిసిన షేక్. కాలేషా



అక్టోబర్ 21 పొదిలి జనం రిపోర్టర్ ఈరోజు గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు మరియు గుంటూరు పార్లమెంట్ సభ్యులు శ్రీయుత. డాక్టర్. పెమ్మసాని. చంద్రశేఖర్ గారిని కలిసి ప్రభుత్వాలు మారిన దివ్యాంగుల బతుకులు మారకపోవటానికి ప్రధాన కారణం దీర్ఘకాలికంగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందుతూ అదే చోట ఎన్నో ఏళ్లుగా దివ్యాంగుల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకుంటున్న ఏ.పీ. రాష్ట్ర ఉన్నతాధికారుల పై చర్యలు తీసుకోకపోవడం మరియు ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ %వీ.ూా%. కుమార్ రాజా గారి వల్ల అర్హులైన దివ్యాంగులు తీవ్రంగా నష్టపోతున్నందున విచారించి వెంటనే బదిలీ చేసి దివ్యంగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు ... వివరాలలోకి వెళితే. .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడగానే మొదటి అడుగులోనే అర్హులైన దివ్యాంగులకు 6000/ వేల రూపాయల పెన్షన్ పెంపుదల చేసి దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా చేసినందుకు ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీయుత చంద్రబాబు నాయుడు గారికి, కేంద్ర మంత్రివర్యులు , గుంటూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ. పెమ్మసాని చంద్రశేఖర్ గారికి ఆంధ్రప్రదేశ్ లోని దివ్యాంగులందరి తరపున కృతజ్ఞతలు తెలియపరుచుకుంటున్నాము. ఆంధ్రప్రదేశ్ లోని దివ్యాంగులు గత కొన్ని సంవత్సరాల నుండి ట్రై సైకిళ్ళ తో పాటు పలు రకాములు అయినా ఉపకరణాలను సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల దృష్టికి పై విషయాలను తీసుకువెళ్లిన కనీసం విన్న పాపాన కూడా పోలేదు. ఆంధ్రప్రదేశ్ లోని దివ్యాంగులు ఏ.పీ. దివ్యాంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ %వీ.ూా%. కుమార్ రాజా గారి వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాము. స్పందించి, విచారించి న్యాయం చేయగలరు... 1. ఆంధ్రప్రదేశ్ లో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల తయారీ కేంద్రాలు విజయవాడ, విశాఖపట్నం, ప్రకాశం, నెల్లూరు తో పాటు పలు ప్రాంతాలలో నిత్యం దివ్యాంగులకు ఎప్పుడు కావాలంటే అప్పుడు ట్రై సైకిళ్లు తయారు చేసి సరఫరా చేస్తుంటే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఎందుకంటే దివ్యాంగుల కార్పొరేషన్ ఎం.డి. కుమార్ రాజా దివ్యాంగుల కార్పొరేషన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయవాడ, నెల్లూరు, ప్రకాశం జిల్లాతో పాటు మరికొన్నిచోట్ల ట్రై సైకిళ్ల తయారీ కర్మాగారాలను నిలిపివేశారు అందులో కొన్ని పూర్తిగా మూసివేయబడ్డాయి. ఎన్నో సంవత్సరాలుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు తయారు చేసి సరఫరా చేస్తుండేవారు. కానీ కుమార్ రాజా గారి ధన దాహానికి కాంట్రాక్టర్లు మేము ట్రై సైకిళ్ల తయారీ కి ముడి సరుకులను పంపిణీ చేయలేమని చేతులెత్తేశారు. మరి ముఖ్యంగా నెల్లూరులో గత 30 సంవత్సరాలుగా ఉన్న ట్రై సైకిళ్ల తయారీ కర్మాగారాన్ని నిలిపివేయడంతో అక్కడ ఉన్న కొంతమంది దివ్యంగా నాయకులు ఏ.పీ. మంత్రివర్యులు శ్రీ. నారాయణ గారు మరియు నెల్లూరు జిల్లాల శాసనసభ్యులు సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి. శ్రీధర్ రెడ్డి లాంటివారు దివ్యాంగులకు అన్యాయం చేస్తే సహించమని హెచ్చరించటంతో ఇటీవల సుమారు 200 ట్రైసైకిళ్లు తయారు చేయమని నిధులను విడుదల చేశారు. అలాగే ప్రకాశం జిల్లాలో తయారుచేసే ట్రై సైకిళ్లు ప్రకాశం జిల్లాతో పాటు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ మరియు ఉపయోగ గోదావరి జిల్లాలకు సరఫరా చేయటం జరుగుతుంది. కానీ సంవత్సర కాలంగా కుమార్ రాజా వల్ల ఒక్క ట్రై సైకిల్ కూడా తయారు చేయలేదు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3, గణతంత్ర దినోత్సవం జనవరి 26, స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 వ తేదీలలో ఘనంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లతో పాటు ల్యాప్ ట్యాప్, టచ్ ఫోన్, చెవిటి మిషిన్లు, చంక కర్రలు, బ్లైండ్ స్టిక్స్ ఇతర ఉపకరణములు గత కొన్ని సంవత్సరాల నుండి కుమార్ రాజా గారి వల్ల అర్హులైన దివ్యాంగులు అవి పొందలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కనుక తమరు పై విషయాలన్నిటినీ సమగ్రంగా పరిశీలించి దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయం మీద ఏ.పీ. ప్రభుత్వం వారి దృష్టికి తీసుకొని వెళ్లి కుమార్ రాజా గారిని వెంటనే బదిలీ చేసి దివ్యాంగులకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నాము. 2. గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ 4 వ వీధిలో ఉన్న బ్రెయిలీ ప్రెస్ వివాదాలకు కేంద్రబిందువై అంధుల పాలిట శాపమై వారికి సకాలంలో అందవలసిన బ్రెయిలీ లిపితో కూడిన పాఠ్య పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాల లలో ఈరోజుకు కూడా అందకపోవటంతో ఇటీవల కొంతమంది అంధ దివ్యాంగ సంఘాలు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు కూడా చేపట్టడం జరిగింది. అవి కూడా ప్రముఖ దినపత్రికలలో వచ్చిన కథనాలను కూడా దీనితో పాటు జతపరచుచున్నాను. బ్రెయిలీ ప్రెస్ లో నిత్యం ఏదో ఒక వివాదంతో ప్రభుత్వ ప్రతిష్టను దిగజారుస్తూ పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టుకునే విధంగా కుమార్ రాజా గారి వైఖరి ఉందంటే చాలా బాధేస్తుంది. ఇటీవల దానిలో విధులు నిర్వహిస్తున్న హారిక అనే ఉద్యోగిని కుమార్ రాజా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదు చేయడంతో ఏ.పీ. దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి గుంటూరు జిల్లా కలెక్టర్ గారిని విచారించి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఆ కాపీలో కూడా జతపరుచుచున్నాను. తమరు ఒకసారి పై విషయాన్ని కూడా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి బ్రెయిలీ ప్రెస్ లో జరిగిన అక్రమాల మీద కూడా విజిలెన్స్ విచారణ జరిపించే విధంగా మరియు లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కుమార్ రాజా మీద చర్యలు తీసుకోగలరు అని కోరుకుంటున్నాము. 3. ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ ఉద్యోగులను ఇష్టారీతిన సుదూర జిల్లాలకు ఇటీవలి కాలంలో బదిలీ చేయటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మమ్మల్ని ఎందుకు బదిలీ చేస్తున్నారని కుమార్ రాజా గారి దృష్టికి తీసుకువెళ్తే చెప్పుకోలేని విధంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు పంపిస్తాను జాగ్రత్త మీ దివ్యాంగులను ఎక్కడ ఉంచాలో నాకు బాగా తెలుసు మీరు ఎక్కువగా మాట్లాడితే ఒంగోలు శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన రాంబాబును అడగండి. రిటైర్మెంట్ కి కొన్ని రోజుల ముందు అతనిని ఏ విధంగా రిమూవ్ చేశానో తెలుసుకొని జాగ్రత్త గా ఉండండి అని బెదిరింపులకు దిగటం జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న ఇలాంటి అధికారి మీద విచారణ జరిపి చర్యలు తీసుకొని ఇతన్ని వెంటనే బదిలీ చేయవలసిందిగా వేడుకుంటున్నము. 4. 2014-2019 సంవత్సరాల కాలంలో గుంటూరు పార్లమెంట్ పరిధిలో దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా అలింకో వారి ద్వారా క్యాంపులు నిర్వహించని కారణంగా దివ్యాంగులు తీవ్రంగా నష్టపోయారు తమరు వెంటనే స్పందించి గుంటూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో దివ్యాంగులకు అలిన్ కో క్యాంపులు నిర్వహించి ఉపకరణాలను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఇలా చెప్పుకుంటూ పోతే కుమార్ రాజా గారి వైఖరి దివ్యాంగుల పట్ల చాలా జుగుప్సాకరంగా ఉంటుందని తెలియజేసుకుంటున్నాము . కనుక ఇప్పటికైనా తమరు పై విషయాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి ఆంధ్రప్రదేశ్ లోని అర్హులైన దివ్యాంగులకు అందరికీ ట్రై సైకిళ్ళ తోపాటు ఇతర ఉపకరణాలు సకాలంలో అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ధూపాటి. రమణయ్య, బత్తుల సాయికుమార్, రవితేజ,వి. రామకృష్ణ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు .

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గారికి మదర్ తెరిసా పురస్కారం





అక్టోబర్ 21 సత్తెనపల్లి జనం రిపోర్టర్ హెల్త్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) మూడవ వార్షికోత్సవం సందర్భంగా , దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసే సేవలను గుర్తించి మదర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం 2024 అవార్డుని అందజేసిన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు చేతుల మీదుగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవళ్ళ ఆంజనేయులు గారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కంచర్ల బుల్లి బాబు గారు మాట్లాడుతూ అన్ని ఉన్న ఎవరు స్వార్థం వాళ్ళు చూసుకుంటున్న ఈ రోజుల్లో శరీరం సహకరించకపోయిన ఆంజనేయులు లాంటివాళ్ళు దివ్యాంగులకు మాత్రమే కాకుండా పేదలకు వృద్ధులకు ఎన్నో విశిష్టమైన సేవలు చేస్తున్నారని వీరికి మదర్ తెరిసా సేవ పురస్కారం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, కార్యదర్శి బ్రహ్మారెడ్డి, రాధా, శ్రీను, రమణయ్య, ఆచారి తదితరులు పాల్గొన్నారు

# పల్లె పండుగలో భాగంగా జగ్గంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,అక్టోబర్ 21: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ,జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ద్వమా పిడి అడపా వెంకటలక్ష్మిల తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.తొలుత జగ్గంపేట గ్రామం సచివాలయం2, సచివాలయం 1, సచివాలయం 3 లలో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం సీతానగరం, గొల్లలగుంట గ్రామాలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలో మూడు కోట్ల 28 లక్షల పనులు ప్రారంభిస్తున్నామని రెండో సచివాలయం కు ఒక కోటి 33 లక్షలు, ఒకటవ సచివాలయం కు 40 లక్షలు, మూడవ సచివాలయం కు 65 లక్షలు ఈ పంచాయతీ లో గల సీతానగరం గ్రామానికి 70 లక్షలు 5వ సచివాలయంలో గల కాపు కళ్యాణ మండపం నుండి జగన్ కాలనీకి 80 లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట లో 35 లక్షల తోనూ పనులు ప్రారంభిస్తున్నామని జగ్గంపేట పంచాయతీకి డ్రైన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి చేయడానికి 12 కోట్ల రూపాయలు కావాలని ఎస్టిమేట్స్ పంపించడం జరిగిందని కానీ డ్రైన్లు కు ఇంకా సాంక్షన్లు ఇవ్వడం లేదని పిడి వెంకటలక్ష్మి అన్నారు. కలెక్టర్ తొందరలోనే ఇస్తామన్నారు అని అన్నారు. జగ్గంపేట గ్రామానికి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు, వాడుకోవడానికి నీళ్లు వేర్వేరుగా రెండు కులాల ద్వారా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి 2 కులాయి కలెక్షన్లు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ప్రజల అవసరాలు తీర్చేందుకే ఈ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, బస్వా చినబాబు, బుర్రి సత్తిబాబు, పిలా మహేష్, నాండ్ల చిరంజీవి, సూరంపాలెం బాలు, పంచాయతీరాజ్ డిఇ, జేఈ ఉమాశంకర్, నారాయణమూర్తి ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో, సిడిపిఓ పూర్ణిమ అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జీ ఎ వై ద్వారా ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీ వర్గాల నిరుపేదలకు 2500 వందల ఇండ్లు మంజూరు చేపించాలని కేంద్ర మంత్రి కి వినతి పత్రం ఇచ్చిన మాజీ ఎంపీపీ




డా జాడి రామరాజు నేత అక్టోబర్ 21 సోమవారం రోజున శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా రామరాజు నేతలి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని కలిసి స్వాతంత్రం వచ్చి 77 సంత్సరాలు పూర్తి అవుతుంది గత ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతావాసులను ఓటు బ్యాంక్ కు మాత్రమే ఉపయోగించుకున్నారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం పట్టించుకోకపోవడం వలనే ఈ రోజువరకు ఏజెన్సీ ప్రాంత ప్రజలు పురిగుడిసెలో నీవచుస్తున్నారని అన్నారు అదేవిదంగా బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టక ఆదివాసీ దళిత బహుజన వర్గాల గూడెలలో సీసీ రోడ్లు డ్రైనేజి కలవాలు అయినాయి కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొంతమంది పాలకులకే పరిమితం అవుతున్నాయి కాబట్టి (పీఎం జీ ఎ వైలి )ప్రధాన మంత్రి గ్రామీణ అవాజ్ యోజన పథకల ద్వారా బ్యాంకార్లతో మాట్లాడి అర్హులైన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల నిరుపేదలకు(పీఎం జీ ఎ వై లిలి)ప్రధాన మంత్రి గ్రామీణ అవజ్ యోజన పథకం ద్వారా 2500 వందల ఇండ్లు మంజూరు చేపించాలని కోరినారు అందుకు అనుకూలంగా బ్యాంకార్లతో మాట్లాడి అర్హులైన అందరికి ఇండ్లు వచ్చే విదంగా చూస్తానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి అనడం సంతోషం గా ఉన్నదని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు కేంద్రమంత్రిని కలిసినవారిలో తాడేం రాజేందర్ దళిత మోర్చా హన్మకొండ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్ జిల్లా అధికారప్రతినిధి వినయ్ సాగర్ సదానందం రెడ్డి తదితరులు ఉన్నారు



## తెలంగాణ సాయుధ పోరాట వీరుడుహో మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ కి ఘన నివాళి..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్,21, (జనం రిపోర్టర్) మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ ఎంసీపీ ఐ (యు) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీ ఐ (యు )పార్టీ వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్‌హో 16 వ, వర్ధంతిని కామ్రేడ్ దేవనూర్ నర్సింహ అధ్యక్షత న జరిగింది అనంతరం ఎం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్‌హో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తొలి దశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్. చట్టసభలలో వరుసగా ఐదుసార్లుశాసనసభ్యునిగా ఉన్నంతకాలంహో ఐదుగు బలహీన ఆదివాసి గిరిజనుల, పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే కామ్రేడ్ ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ ని సంబోధించారు.జనాభాలో 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలైన బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చిన వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్,ని అన్నారు. అలాగే తేది 28-10-2024 నాడుహోహో ఓంకార్ భవన్ బి ఎన్ హాల్ లో బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్. 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపైపార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఉంటుంది. కాబట్టి పార్టీ కార్యకర్తలు బహుజనవాదులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమం పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శిఇస్లావత్ దశరథ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి లక్ష్మి, నర్సింహ, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.కె గౌసియా బేగం,, గ్రామ సభ్యులు,ఖైరు నిషా సాబేగం, చాన్ బి, ముళేశ్వరి,హో జేబునిషా బేగం, రాములు తదితరులు పాల్గొన్నారు..

## అంగ రంగ వైభవంగా సత్తమ్మ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట







కాకినాడ జిల్లా ,జగ్గంపేట, జనం రిపోర్టర్, అక్టోబర్ 21:: జగ్గంపేట శివారు రామవరం వెళ్లే జాతీయ రహదారి పై వెలసి యున్న శ్రీ సత్తెమ్మ అమ్మ వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి తాళ మేళలతో హెూమాలు నిర్వహించి సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన యర్రా వెంక ట్రావు-రాజ్యలక్ష్మి, వెంకటసోమినాయుడి- విశాలి దంపతుల సహకారంతో నిర్మించిన ఆలయంలో అమ్మవారి ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు ముత్య వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల క్రితం అమ్మ వారు ఈ ప్రదేశం లో వెలసి యున్నారని అప్పటి నుంచి కూడా అమ్మ వారు ప్రజలను కాపాడుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా గత 3 రోజుల నుంచి భక్తులకు సుమారు 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీను మాట్లాడుతూ అమ్మ వారి అనుగ్రహం అందరికీ ఉండాలని , ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ యువ మోర్చా నాయకులు మిట్ట వంశీకృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు. దీనిలో భాగంగానే వంశీకృష్ణను జగ్గంపేట నియోజకవర్గం బిజెపి నాయకులు దాట్ల కృష్ణ వర్మ సాలువతో సత్కరించారు.

## చెరుకు రైతుల సమస్యలపై నేడు పరిశ్రమ డైరెక్టర్ ఈడితో చర్చలు



అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 21 జనం రిపోర్టర్ చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యం డైరెక్టర్ నేడు చర్చలు జరగనున్నాయని కృష్ణవేణి ఉమ్మడి జిల్లా కర్నూలు జిల్లా నూతన అధ్యక్షులు కే రాజన్న సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సమావేశానికి కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ కర్నూలు జిల్లా కమిటీ సభ్యులకు, జోన్ కమిటీ ఆత్మకూరు జోన్ గద్వాల్ జోన్ సభ్యులు నేడు12 గంటలకు చెరుకు పరిశ్రమకు రావాలని రాజన్న. కృష్ణవేణి పరిశ్రమ డైరెక్టర్ ఈడి రవి జిఎం రూపేష్ డీజీఎం మురళి సలహాదారు రామ్మోహన్ ప్రసాద్ గారు ఏజీఎం పాండురంగారావు గార్ల సమక్షంలో చెరుకు గిట్టుబాటు ధర పై కోతల సమస్యపై విత్తన సమస్యపై ఇంకా ఇతర సమస్యలపై యాజమాన్యంతో చర్చలు జరుగుతాయని సమావేశానికి ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు జోన్ కమిటీ సభ్యులు హాజరు కాగలరని ఆయన కోరారు.

# ముగిసిన పల్లె పండగ



- క ప్రగతి పనులు చేపట్టడమే
- వరి రోజున ఊరూరా సందడి
- పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, అక్టోబర్ 22:పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగలో భాగంగా మండలంలోని అడవి రావులపాడు రూ. 20 లక్షలు, లింగాలపాడు లో రూ. 25 లక్షలు, తక్కెళ్ళపాడు గ్రామంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఊరూరా.. వేడుకగా జరిగిన పల్లె పండగ వారోత్సవాలు ముగిశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు . నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పెద్దఎత్తున సిమెంటు రహదారులు, కాలువలు, నల్లకంకర రోడ్డు డ్రెయిన్ల నిర్మాణాలు, ఉద్యాన, వ్యవసాయ కుంటలు, గోకులాలు, ప్రహరీలు తదితర పనులకు భారీగా ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శంకుస్థాపనలు, భూమి పూజలు జోరుగా పండగ వాతావరణంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళతో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష...




**నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 21..** మహిళతో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు మూడవ టౌన్ ఎస్ఐ మహేష్ కుమార్ తెలిపారు. హమాల్వాడి కి చెందిన సంఘి రమేష్ వర్మ ఈ నెల 20న అతని తమ్ముడి భార్యతో గొడవ చేసి రోడ్డు మీద న్యూసెన్స్ చేసినందుకు సంఘి రమేష్ వర్మ పై మూడవ ఠాణా లో కేసు నమోదు చేసి సోమవారం జిల్లా కోర్టులో హాజరపరిచారు. జిల్లా మెజిస్ట్రేట్ అతనికి రెండు రోజుల జైలు విధించినట్లు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా మహిళల పట్ల న్యూసెన్స్ చేసినట్లయితే వారి పైన చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ హెచ్చరించినారు.

## అమరావతికి మళ్ళీ పునర్వైభవం:కందుల వేణు వర్ధన్ .



**పొన్నూరు అక్టోబర్ 21. జనం రిపోర్టర్:** అమరావతికి మళ్ళీ పునర్వైభవం వచ్చింది అని తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు సోమవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే రాజధాని పునర్నిర్మాణ పనులు చేపట్టిందని తెలిపారు .ప్రజా రాజధానికి ఐదేళ్ల గ్రహణం వీడిందని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్న బలమైన సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్టానికి రాజధాని లేకుండా ఐదేళ్ల విధ్వంసకర పాలన చేసిన వైసీపీ కే దక్కుతుంది. గతంలో రాజధాని ప్రాంతం 80 శాతం నిర్మాణాలు పూర్తయిన భవనాలను శిథిలావస్థకు తీసుకు వచ్చి విధ్వంసకర పాలన వైసీపీ పాలన చిరునామాగా మారిందని కందుల వేణు వర్ధన్ మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ పేరుతో అన్ని ప్రాంతాలు ప్రగతి విధ్వంసం చేశారని వివరించారు. అమరావతి పరిరక్షణ రైతులు, ఇక్కడి ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని వెల్లడించారు. రాజధానికి జీవం పోయడానికి ఆర్థికంగా చేయూత కేంద్ర ప్రభుత్వం చొరవతో 15 వేల కోట్ల సాయం అందించేందుకు ప్రపంచబ్యాంకు ఏడీబీ ముందుకొచ్చాయన్నానని తెలిపారు త్వరలోనే ప్రపంచ ఖ్యాతి నగరంగా అమరావతి సరి కొత్తగా ఉంటుంది కందుల వేణు వర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికకు ఆరు ఫిర్యాదులు నమోదు

రేపల్లె అక్టోబర్ 21 జనం రిపోర్టర్ స్థానికరెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఆర్డీవో ఎన్ రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు 1. వేమూరు మండలం ,జంపని గ్రామ కుమ్మరి కులవృత్తి కి సంభందించిన కుమ్మరి కుంటలో గల ఆక్రమణలను తొలగించుటకొరకు ఒక అర్జీ 2.భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ నివాసి మైల జయలక్ష్మి రావు %ం/శీ% వెంకటేశ్వర్లు వ్రాయించుకుని తెలీయ పరుచుకున్న అర్జీ 3.రేపల్లె డివిజన్ భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామ పంచాయితీ చట్ట వ్యతిరేక ఇళ్ళస్థలం ఆక్రమణ గురించి ఒక అర్జీ 4. భట్టిప్రోలు మండలం పెద్దలంక గ్రామ నాకు సంబంధించిన స్మశాన వాటికను సర్వే చేసి ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ.5. రేపల్లె మండలం ఉప్పూడి గ్రామముకు సంబంధించిన ఇళ్ల స్థలమునకు దారి సర్వే చేసి ఇప్పించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 6. అధిక ధరలు తగ్గించవలసినదిగా కోరుతూ ఆదర్శ వేదిక వారు సమర్పించిన అర్జీ మొత్తము ఆరు అర్జీలు వచ్చినవి అని తెలియజేశారు ఈ అర్జీలను ఆయా శాఖలకు పంపి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు



## విద్యార్థుల్లో నాలెడ్జ్, స్కిల్స్‌ను పెంపొందించాలి.





**పొన్నూరుఅక్టోబర్ 21. జనం రిపోర్టర్:** విద్యార్థుల్లో నాలెడ్జ్‌తో పాటు స్కిల్స్‌ను పెంపొందించాలని చండీఘుర్‌లోని ఎన్ఐటీటీటీఆర్ ( నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్) ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయా దత్త అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, డీన్%-%ఏఏఏ, డీన్%-%పీసీఎఫ్, డీన్%-%ఐక్యూఏసీ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఓబీఈ) అండ్ అక్రిడిటేషన్" అనే అంశంపై 5 రోజుల పాటు నిర్వహించనున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సోమవారం వైస్ చాన్సలర్ ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చండీఘుర్‌లోని ఎన్ఐటీటీటీఆర్ %-% ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయా దత్త మాట్లాడుతూ ఓబీఈ విధానం ద్వారా విద్యార్థులు సాధించదగ్గ నైపుణ్యాలు, గమ్యాలు ప్రధానంగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల సాంకేతిక, సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, వాటిని ఉపయోగించి వారు భవిష్యత్తులో ఎలా నిలదొక్కుకుంటారనే అంశాలను బట్టి వారి విద్యా ప్రయాణం ఉంటుందనేదే ఈ విధానంలోని ప్రత్యేకతని తెలియజేసారు. ఈ విధానంలో విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టు ఫలితాలు ముందే నిర్దేశించబడతాయన్నారు. వాటి ఆధారంగా విద్యా కార్యక్రమాలు, బోధన పద్ధతులు రూపకల్పన చేస్తామన్నారు. విద్యార్థులు సబ్జెక్టులను మాత్రమే నేర్చుకోకుండా వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించడానికి ఓబీఈ తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల ఆలోచనా పద్ధతులు, పరిష్కార నైపుణ్యాలను పొందేందుకు ఇది సహాయపడుతుందని తెలియజేసారు. అంతేకాకుండా మార్కెట్ అవసరాలకనుగుణంగా విద్యా విధానం ఉండేలా విద్యార్థులను సిద్ధం చేస్తుందన్నారు. నైపుణ్యాలను ప్రాధాన్యతగా తీసుకోవడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని వెల్లడించారు. విద్యార్థులు కేవలం సబ్జెక్టులను మాత్రమే కాకుండా వ్యావహారిక పరిజ్ఞానం పొందడం వలన సమగ్ర అభ్యాసం పొందుతారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాలను ఎలా సాధిస్తున్నారు అనేది పరిశీలించి, వారి పనితీరును జాగ్రత్తగా మూల్యాంకనం చేస్తామన్నారు. అంతేకాకుండా విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించే ప్రాక్టికల్ పనితీరు, అనుభవం ఆధారంగా ర్యాంకులు కాకుండా ఫలితాల ఆధారంగా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. విద్యా సంస్థల ప్రదర్శన ప్రమాణాలను, వారి చదువు ప్రణాళికలను విశ్లేషించి అక్రిడిటేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏఐసీటీఈ, ఎన్‌బీఏ వంటి గుర్తింపు సంస్థలు ఓబీఈ పద్ధతులను పాటించే సంస్థలకు గుర్తింపు ఇస్తాయన్నారు. అక్రిడిటేషన్ అనేది విద్యాసంస్థలు, ముఖ్యంగా ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ రంగాల్లో, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నాయా లేదా అని జాగ్రత్తగా పరిశీలించి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యాసంస్థల్లో నాణ్యత, శాస్త్రీయత, పారదర్శకత ఉంచబడతాయని, ఓబీఈ విధానం మీద ఆధారపడి ఉండే అక్రిడిటేషన్, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అక్రిడిటేషన్ ఉండటం వలన విద్యాసంస్థలు అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంతో పాటు విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అనంతరం అధ్యాపకుల సందేహాలను ముఖ్య అతిథి నివృత్తి పరిచారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**పొన్నూరు అక్టోబర్ 21. జనం రిపోర్టర్:** పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కృష్ణ ,గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఓటర్ల అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో వైయస్సార్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ%శీ% సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి పట్టభద్రులు అందరూ కూడా తమ తమ ఓటును నమోదు చేసుకొని వచ్చేనెల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో 2021 సంవత్సరానికి ముందు పట్టభద్రులు అయిన వాళ్ళు అందరూ కూడా తమ తమ ఓటు హక్కును నమోదు చేసుకుని తద్వారా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండలం ఎంపీపీ పద్మ లీల , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఎన్ రూత్ రాణి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరావు , చేబ్రోలు ఎంపీపీ సాహితీ కిరణ్ , ప్రముఖ న్యాయవాది బొనిగల రాజారావు , నాగరాజు , ప్రముఖ వైద్యనిపుణులు శివరామిరెడ్డి , నాజర్ , సైపుల్ల , కామినేని శ్రీనివాస్ , మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ పిచ్చి రెడ్డి , సర్పంచ్ యానాది రావు , ఆరెమండి సర్పంచ్ అప్పయ్య , వట్టి ప్రోలు రంగా రావు ,అంబటి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి...



నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 21 జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలనీ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు.సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నగరంలోనీ పోలీస్ పరేడు మైదానంలో పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. దేశ రక్షణలో బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు రక్షణ దళాలు దేశ, సమాజ రక్షణకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక మనందరి సంరక్షణకు పాటుపడుతున్నారని పేర్కొన్నారు అలాగే ఎండనక, వాన,ఆనక సరిహద్దుల వెంట గస్తీ కాస్తూ, మనందరి రక్షణ కల్పిస్తున్న పోలీసులు వారి నిర్వహించే వృత్తి చాలా గొప్పదని తెలిపారు. అటువంటి వృత్తి లో అమరులైన పోలీసులను స్మరించు కోవటం అనేది వారిని గౌరవించడంగా, శాంతిని నెలకొల్పటం కొరకు పోలీసులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని వారిని స్మరించుకోవటం మనందరి కర్తవ్యం 'అని పోలీస్ అమరవీరుల త్యాగం మరవరాని దని , విధి నిర్వహణలో ప్రాణాలు స్మరించుకోవటమే మనందరి విధి అని తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవు తుండడం వెనుక పోలీసులు కృషి దాగి ఉందని అన్నారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్ర%శీ%లో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ బి. కోటేశ్వర రావు మాట్లాడుతూ... ప్రతీ పోలీస్ తమ విధి నిర్వహణలో కర్తవ్యం కోసం ముందుంటారు, 1959 అక్టోబర్ 21న విధి నిర్వహణలో ఉన్న 10 మంది సి.ఆర్.పి.యఫ్ సిబ్బంది లడక్ లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా ఎదురు దాడిలో ప్రాణాలు అర్పించడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం జరుగుతున్నది. ఈ సంవత్సరం కాలంలో దేశ వ్యాప్తంగా 214 పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, మన తెలంగాణ రాష్ట్రం పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్లలో 1986 సం?నుండి నేటి వరకు 19 మంది పోలీసు అధికారులు తమ ప్రాణాలను కోల్పోయారని, అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం విధులు గౌరవ ప్రధంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్ప-గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అమరవీరుల కుటుంబాలకు బహుమతులు అదనపు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పిలు, శ్రీనివాస రావు, రవింధర్ రెడ్డి,నాగేంద్రచారీ, నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇండ్లను తొలగించే కార్యక్రమం మానుకోవాలి



రేపల్లె అక్టోబర్ 21 జనం రిపోర్టర్ మండలంలోని బేతపూడిలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన 40సంరాలు నుండి నివాసం ఉంటున్నా నిరుపేదలా ఇళ్ళ తొలగించాలని అధికారులు ఒత్తిడీ చేయటం ఆపాలని.. బాధితులతో కలసి గ్రీవెన్స్ లో తాహసిల్దార్ గారికి వినతిపత్రం...సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్‌లి... గ్రీవెన్స్ సందర్భంగా బేతపూడి ఆర్ అండ్ బి రోడ్డు పక్కన బాధితులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రేపల్లె తాహసిల్దార్ మొర్ల.శ్రీనివాసరావు గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ బేతపూడి గ్రామంలో దళిత కుటుంబాలకు సంబంధించిన రోజువారి కూలీలా కుటుంబాలు,నడవలేని ఒక మహిళా దివ్యాంగురాలు గత 40 సంవత్సరాల నుండి ఆర్ అండ్ బి రోడ్డుప్రక్కనప్రజలకు,వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నివాసం ఉంటున్నారు.బాధితులకు గతంలో ఇళ్లస్థలాలు మంజూరు చేసిన అప్పటికి, ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసినా చోట నివాసానికి అవసరమైనా కనీస సదుపాయాలు లేకపోవడం మరియు ఇళ్ల నిర్మాణం స్కిమ్ కింద ప్రభుత్వం ఇచ్చే డబ్బులు చాలక ఇళ్లు నిర్మాణం చేసుకోలేదు,ఇప్పుడు నివాసం ఉ ఒటున్నా ఆర్ అండ్ బి రోడ్డు పక్కన రాజకీయ పరపతి కలిగిన కుటుంబం వారు మేము పొలం కొనుగోలు చేసుకొన్నాము,మా పొలంఎదురుమేమఅనుభవించాలి, ఇక్కడి నుండి ఇళ్లు తీసేసి వెళ్ళిపోవాల్సిందే అంటూ కొత్త కొంతకాలం నుంచి ఒత్తిడి చేయటం జరిగింది.బాధితులకు శాశ్వత నిర్మాణాలు లేని నేపథ్యంలో వేధింపులు గురిఅవుతు కూడా అక్కడే నివాసం ఉండక తప్పని పరిస్థితి, గత కొన్ని మా పొలానికి దారి లేదంటు ఇళ్ళు తొలగించాలని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఫిర్యాదులు పెడుతూ రెవెన్యూ మరియు పంచాయతీ ఇతర అధికార యంత్రాంగం ద్వారా ఒత్తిడిచేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు,వాస్తవానికి పొలానికి వెళ్ళటానికి సరిపోను 10 అడుగులు దారి సదుపాయం ఉన్నప్పటికీ పేదలని ఇబ్బందికి గురిచేయటమే అని విమర్శించారు, నిరుపేదలుగా తమకు నివాసం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాము,కావున శాశ్వత ఇళ్ళు ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో నిర్మాణం చేసుకోనేప్పటివరకు ఇప్పుడు నివాసం ఉంటున్న చోటే నివాసం ఉండేలాగ అవకాశం కల్పించాలని బాధిత కుటుంబ సభ్యులు మరియు సిపిఎం నేతలు తాహసిల్దార్ గారిని కోరారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు జి.ప్రకాష్,సిహెచ్.చంద్రలీలా,ఏం.నాగేశ్వరరావు యశ్వంత్ కుమార్,సిపిఎం నేతలు కేవీ.లక్ష్మణరావు,కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.



ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మొగల్తూరు, అక్టోబరు 21జనం రిపోర్టర్: గ్రామాల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. సోమవారం మండలంలోని పాతపాడు, జగన్నాథపురం, కాళీపట్నం, పడమర, కొతో బిట, పేరుపాలెం సౌత్, రామన్నపాలెం గ్రామాల్లో రూ.1 కోటి 45లక్షలు ఎన్ఆర్జీ జిఎస్ నిధులతో నిర్మించే పలు రహదారి నిర్మాణాలకు ఆయన నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఆదే గ్రామాల్లో ఇటీవల నిర్మించిన పలు రహదారులను ప్రారంబించి మాట్లాడారు. గత వైసీపీ పాలనలో గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని గాలికి వదిలేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ బలోపేతంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఇతోదిక నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్లు కొప్పాడ లక్ష్మీ తులసీ, కవురు సావిత్రి జ్యోతిప్రసాదరాజు, పడవల సత్యనారాయణ, తిరుమాని విజయలక్ష్మీ, ఎలీషా, నాయకులు మేళం బన్ను, మేకల ఆజా, గట్టెం శ్రీను, పిప్పళ్ళ సత్య, సత్తినేని శ్రీనివాస తాతాజీ, మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, జనసేన అధ్యక్షుడు కొల్లాటి గోపి, అయితం బుజ్జి, జోగి పండు, మాజీ వైస్ ఎంపీపీ అంద్రాజు రామన్న, బోణం నర్సింహరావు, తహశీల్దార్ రాజ్ కిషోర్, ఎంపీడీవో త్రిశూల పాణి, డిఈ సత్యనారాయణ ఏఈ వెంకటేశ్వర రావు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రి యాదవ భవన్ భూమి పూజలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్,(జనం రిపోర్టర్) యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదాద్రి "శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ సమీపంలో ఎమ్మెల్యే,హూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, మరియు ట్రస్టు మెంబర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే యాదవ్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, హాజరయ్యారు. అనంతరం భూమి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.యాదవ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని బీసీ.ల ఐక్యతను చాటిచెప్పే సంకేతానికి నిదర్శనంగా భవనం సూచిస్తుందని, యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి సన్నిధిలో యాదవ భవనాన్ని నిర్మించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లపుడు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రాజు యాదవ్, నరేందర్ యాదవ్, ఐలేష్ యాదవ్, యాదాద్రి యాదవ్ భవన్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దుల బాబు రావు యాదవ్, ప్రకాష్ యాదవ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, యాదయ్య యాదవ్, జై కిషన్ యాదవ్, రవీందర్ నాథ్ యాదవ్, మల్లేష్ యాదవ్, దారబోయిన శ్రీనివాస్ యాదవ్, మనీష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, యూత్ ప్రెసిడెంట్ గొర్ల ఏశ్వంత్ యాదవ్, మహేందర్ యాదవ్, సంతోష్ యాదవ్, రాజేష్ యాదవ్, ట్రస్టు మెంబర్లు మరియు యాదవ సోదర-సోదరమణిలు తదితరులు పాల్గొన్నారు..

# పేద విద్యార్థుల అభివృద్దే, "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం " లక్ష్మీ

జనం రిపోర్టర్ - బాపట్ల :-లిరజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్ %ఽ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,లో గత కొన్నేళ్లు గా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు. తెలంగాణ %ఽ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ %ళి%మెరిట్%రి% ఆధార%శీ%గా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.వివిధ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు , ఉపాధ్యాయుల, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు. అందిస్తున్నామ "ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్టాలలో విస్తరి%శీ%పస్తామని ఉ మ్మడి తెలుగు రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. రజకులు అనేక ప్రాంతా లలో, జిల్లాలలో, వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్త%శీ% చేసారు.అటువంటి విద్యార్థుల కీ మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 8096646072,6304330529 నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

# ఘనంగా పాశుపతాస్త్రం హోమం.

మొగల్తూరు,అక్టోబరు21 జనం రిపోర్టర్: మొగల్తూరు పంచాయతీ పడమటిపాలెం శివారు సుబ్రహ్మణేశ్వరంలో సోమవారం సుబ్రహ్మణ్యే శ్వర స్వామి పాశుపతాస్త్రం హోమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ బాదంపూడి సుబ్రహ్మణేశ్వర శర్మ ప్రముఖ పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగమ్మం తదితర పూజా కార్యక్రమాలు అనంతరం శ్రీవల్లిదేవ సేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణాన్ని ఘనంగా జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పాసుపతాస్త్రం హోమాన్ని పండితులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గుడాల చిట్టిముత్యం శశిరేఖ. గుడాల సుబ్రహ్మణ్యం-సరస్వతి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పూజలు అనంతరం నిర్వహించిన అన్న సమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# మినీ గోకులం రైతులకు అవగాహన



రేపల్లె అక్టోబర్ 21 జనం రిపోర్టర్ రేపల్లె నియోజకవర్గం లోని మినీ గోకులములు మంజూరు అయ్యిన రైతులందరికి రేపల్లె మార్కెట్ యార్డ్ నందు అవగాహన సదస్సు ను ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు. శ్రీ అనగాని. సత్య ప్రసాద్ ఆదేశాలు ప్రకారం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ. నాంచారయ్య అధ్యక్షత న ఏర్పాటు చేసి వున్నారు.. ఈ సదస్సు కు ఎం జి ఎన్ఆర్జిఎస్ డిపార్ట్మెంట్ ఏ పి ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, రైతులు.రేపల్లె నగరం, నిజాంపట్నం మండల పశువైద్యాధికారులు హాజరు అయ్యారు.. ఈ కార్యక్రమం న కు ముఖ్య అతిధిగా అనగాని శివ ప్రసాద్ విచ్చేసి మినీ గోకులం మంజూరు అయ్యిన రైతులు ను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మినీ గోకులం నిర్మాణం తప్పనిసరిగా చెయ్యాలని, పాత షెడ్ లు చూయించి, కొత్త షెడ్ లు నిర్మాణం చేయకుండా బిల్లు లు చేయించుకుందాం అనే అపోహలు రైతులు విడనాడాలని, అలా నిర్మాణం జరగకుండా బిల్లు లు అవుతాయి అని ఎవరు చెప్పిన నమ్మవద్దు అని తెలియచేసారు... %ఞూూ% ల కు కొలతలు ప్రకారం తప్పనిసరిగా షెడ్ నిర్మాణం ఉండేవిధంగా ఎక్కడ కూడా నాణ్యత విషయం లో రాజీ పడవద్దని సూచించారు.. డిసెంబర్ మొదటివారం లోపు నియోజకవర్గం లో మంజూరు అయ్యిన మినీగోకులం షెడ్ లు అన్ని పూర్తి చేసి, ఇంకా అర్హులైన రైతులు అందరికి మరిన్ని మినీ గోకులములు మంజూరు చేసుకునే దిశ గా అడుగులు వెయ్యాలి అని.. మంత్రి గారు సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో ప్రతి గ్రామం లో ఎక్కడ చూసిన 20-25 మినీ గోకులములు కనిపించే విధంగా,ప్రతి పాడి రైతుకు మినీ గోకులం వుండే విధంగా ఆలోచిస్తున్నట్టు తెలియచేసారు.. కావున ప్రతి ఒక్క రైతు సోదరులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డిపార్ట్మెంట్ వారికి సహకరించి షెడ్ ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి మిగతా వారికీ అవకాశం కల్పించాలని రైతులు కు తెలియచేసారు.. ఈ కార్యక్రమం లో పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ నాంచారయ్య గారు, , రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్ గారు, నిజాంపట్నం మండలం కూచినపూడి పశు వైద్యులు డాక్టర్ హేమ ప్రియా గారు, నగరం మండలం పూడివాడ పశువైద్యులు డాక్టర్. కరీముల్లా గారు,గుత్తా వారిపాలెం డాక్టర్. రోషన్ బేగ్ గారు, పెదపల్లి గొల్లపాలెం డాక్టర్. జ్యోత్స్న గారు పశువైద్య సిబ్బంది మరియు తాత ఏడుకొండలు గారు మరియు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ డిపార్ట్మెంట్ రేపల్లె, నిజాంపట్నం, నగరం మండల %ఞూూ% లు ఫీల్డ్ అసిస్టెంట్ లు, రైతులు పాల్గొన్నారు...

# రేసర్వేలో సమస్యలుంటే పరిష్కరించుకోవాలి



రేపల్లె అక్టోబర్ 21 జనం రిపోర్టర్ మండలం మండలంలోని రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తాము నిర్వహించే గ్రామ సభలో తమ దృష్టికి తీసుకురావాలని మండల తాహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మండల తాహసిల్దార్ వారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన పంచాయతీలలో కారుమూరు పరిశపాడు అరవపల్లి గ్రామాలు ఉన్నాయని ఆయన తెలియజేశారు ఈ గ్రామాలలో 22వ తేదీ కారుమూరు 24వ తేదీ పరిసపాడు 26వ తేదీ అరవపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రి సర్వేలో ఏమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే గ్రామ సభలకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు ఈ సమావేశాలకు తనతో పాటు సర్వే డిప్యూటీ తాసిల్దార్ సర్వేయర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వో మండల సర్వేయర్ పాల్గొంటారని తెలియజేశారు

# రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి

రేపల్లె అక్టోబర్ 21. జనం రిపోర్టర్ నగరం మండలం మండలంలోని రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తాము నిర్వహించే గ్రామ సభలో తమ దృష్టికి తీసుకురావాలని మండల తాహసిల్దార్ నాంచారయ్య పేర్కొన్నారు. ఈరోజు అనగా సోమవారం మండల తాహసిల్దార్ వారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన పంచాయతీలలో పెద్దవరం గ్రామ సచివాలయంలో 22 వ తారీకు నగరం గ్రామ సచివాలయం, 24 వ తేదీన పమిడిమర్రు పంచాయతీ ఆఫీస్ నందు, 26 తేదీన పూడివాడ గ్రామ సచివాలయం 29 వ తారీకుల్లో గ్రామ సభలు నిర్వహిస్తారని పట్టాదారులు విస్తీర్ణంలో తేడా జాయింట్ ఎల్పీఎంలు ఖాతా వ్యత్యాసము మ్యుటేషన్లు మరియు %ఏశీతీవశ్రీఖఱశీఅ% మొదలగు అంశాలపై సమస్యలుంటే రైతులు/పట్టాదారులు అర్జీల ద్వారా ఆరోజు జరిగే గ్రామసభలో పాల్గొని ఇవ్వవలసినదిగా తెలియపరిచినారు.

# రాజకీయ లబ్ధి కోసమే విద్యార్థులను రెచ్చగొడుతున్నారు...



నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 21 పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు... రాజకీయాల లబ్ధి కోసమే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని భస్వా గార్డెన్స్ లో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్ర ఓటర్ నమోదు కార్యక్రమం లో భాగంగా వారు పాల్గొని ప్రసంగించారు.త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో గెలుపు కోసం సర్వ శక్తులు ఒడ్డాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరితో ఓటర్ నమోదు చేయించాలని, అబాధ్యత ప్రతి ఒక్కరి పై ఉ ఎదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆత్మకూరు డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కారం కావా?

**- మూడు మండలాల నుంచి 300 మంది విద్యార్థులు డిగ్రీ కళాశాలకు వస్తున్నారు కానీ ఒక్క డిగ్రీ కళాశాల లో కనీస సౌకర్యాలు ఉండవా?**

**- బడ్జెట్ సమావేశాల తర్వాత డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ బడ్జెట్ సమావేశాలు పూర్తయిన సమస్యలు పట్టించుకోవడం లేదు**

**- డిగ్రీ కళాశాల సమస్యల, పై ఇంత నిర్లక్ష్యమా?**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ**

ఆత్మకూర్ వనపర్తి జిల్లా అక్టోబర్ 21 జనం రిపోర్టర్ ఆత్మకూరు మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరులో ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాఘవ మాట్లాడుతూ ఆత్మకూరు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గదుల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల చాలా మంది విద్యార్థులకు బి ఏ , బీకాం విద్యార్థులకు సరిపడే రూమ్స్ లేక విద్యార్థులకు సిలబస్ ముందుకు సాగడం లేదు అదేవిధంగా కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల కాలేజీ లోనికి పాములు వస్తున్న పరిస్థితి ఉంది విద్యార్థులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీ కాలేజీలో అసంపూర్తాకంగా పనులు జరగడం వల్ల పైన గదులు కట్టినారు కానీ పైకి మెట్లు వెయ్యలేదు విద్యార్థులకు అన్నం తిన్న తర్వాత కడుక్కోవడానికి సరిపడే నీళ్లు కూడా లేని పరిస్థితి ఉంది డిగ్రీ కాలేజీలో పైన రూమ్స్ లో అసపూర్తకంగా పనులు జరిగినవి అని అన్నారు. దాదాపు డిగ్రీ కాలేజ్ 50 లక్షలు రూపాయలతో శాంక్షన్ కావడం జరిగింది కానీ పనులు ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు గదుల సంఖ్య గాని కాంపౌండ్ వాళ్ళు గానీ తాగడానికి సరిపడే నీళ్లు లేవు విద్యార్థులకు రోజు రోజు ఇబ్బందులు పడుతున్నారు చాలా మంది విద్యార్థులు మన ఆత్మకూరు డిగ్రీ కాలేజ్ లో సరిపడే వసతులు లేక టీసీ లు తీసుకొని జిల్లా కేంద్రానికి కాలేజీకి చదవడానికి వెళ్లే పరిస్థితి ఉంది కాలువ కానించి కాలేజీ ముందు వరకు రోడ్డు వేస్తా



అని అన్నారు అది కూడా వేయ లేదు. వెంటనే ఆత్మకూరులో ఉన్నటువంటి డిగ్రీ కాలేజ్ పనులను ప్రారంభించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదంటే విద్యార్థుల సహకారం తీసుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను అరవింద్ భాను వెంకట్ వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి మాధ్యేయం..!!

**– మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబర్ 10(అనంతగిరి పల్లి ) మరియు వార్డ్ నెంబర్ 20 (రాజీవ్ గృహకల్ప )లో వివిధ అభివృద్ధి కార్యక్రమలకు మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి. మంజులరమేష్ తో కలిసి శంకుస్థాపన మరియు పూజ కార్యక్రమలు నిర్వహించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ చొరవతో రానున్న రోజుల్లో వికారాబాద్ మున్సిపల్ మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వికారాబాద్ నుఅభివృద్ధి లో అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ . రమేష్ ,కౌన్సిలర్ లు మురళి , దేవిరెడ్యానాయక్ , నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మిర్యానం సురేష్ ఆనంద్, అనంతయ్య, భాగయ్య,చందు, నాయబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్స్ లో గృహపయోగ సిలెండర్ వినియోగం.

**– ఐదు కిలోమీటర్లలోపు డోర్ డెలివరి చార్జీలు వసూళ్ళు.**

**– నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలెండర్లు అమ్మకాలు.**

**– కానరాని సివిల్ సప్లయ్స్ అధికారులు.**





మొగల్తూరు, అక్టోబర్ 21జనం రిపోర్టర్: గృహెూపకరణాల కు వాడాల్సిన వంట గ్యాస్ సిలెండర్లు హెూటల్స్, రెస్టారెంట్లలో ఎదేచ్చగా విని యోగిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడిపై అందిస్తున్న గృహ వినియోగ గ్యాస్ సిలెండర్లు వాణిజ్య వాడకాలకు బహిరంగంగానే వినియోగిస్తున్న సివిల్ సప్లయ్స్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వంట గ్యాస్ ఏజెన్సీల నుండి ఐదు కిలో మీటర్ల లోపు సిలెండర్ డోర్ డెలివరికి వినియోగదారుల నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకూడదనే నిబంధనలు ఉన్నా మొగల్తూరులో ఆనిబంధనలు అమలు కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వంట గ్యాస్ ధర రూ.830 అయినప్పటికీ డోర్ డెలివరీ చార్జ్ కింద రూ.880, నుండి 300లు వరకూ వసూలు చేస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చిన్న కుటుంబాల్లో గ్యాస్ సిలెండర్లు వినియోగం తక్కువగా ఉండటంతో వారి కార్డులపై గ్యాస్ బుక్ చేసి హెూటల్స్, రెస్టారెంట్లకు అధిక ధరలకు నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుంటున్నారు. గృహ నికి వంట గ్యాస్ అవసరమైతే ముందుగా బుక్ చేసుకుని ఓటిపి వస్తేనే గాని డోర్ డెలివరి కాని గ్యాస్ బండలు హెూటల్స్, రెస్టారెంట్ల యజమానులకు నిత్యం ఎన్ని బండలు కావల్సి వచ్చినా లభ్యమవుతన్నా యనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. నిబంధనల ప్రకారం కమర్షియల్ బండ మాత్రమే హెూటల్స్ వాడాల్సి ఉంది. అయితే 13 కిలోల కమర్షియల్ బండ 1,830లు కాగా 14 కిలోల డొమిస్టిక్ గ్యాస్ బండ రూ.830 కావడంతో తక్కువ ధరకు లబించడంతో ఆగ్యాస్ను మొగల్తూరు పరిసర గ్రామాల్లో హెూటల్స్, రెస్టారెంట్లో ఎదేచ్ఛగా వినియోగిస్తున్నారు. వీటిని తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయ్స్ శాఖాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వాణిజ్య అవసరాలకు డొమిస్టిక్ గ్యాస్ వినియోగిస్తున్నారు. దీనిపై తహశీల్దార్ రాజ్ కిషోర్ను వివరణ కోరగా తాము వాణిజ్య అవసరాలకు వినియోగించే నిర్వహకుల కుపై తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సారథ్యంలో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్అన్నారు. అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి ఈరోజు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు రాజీవ్ గృహకల్పలో సీసీ రోడ్డు, యుజిడి పైప్ లైన్, ట్రాన్స్ఫార్మర్ పనులకు శంకుస్థాపన అలాగే 10వ వార్డు అంతగిరిపల్లిలో, 28 వార్డు పాత గంజి, 17వ వార్డు రాజీవ్ నగర్ కాలనీ కాలనీలలో సీసీ రోడ్డు, యుజిడి పైప్ లైన్, ట్రాన్స్ఫార్మర్ లాంటి వివిధ పనులకు దాదాపు రూ.33 లక్షల ఎమ్మెల్యే నిధులు అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులకు చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు జైదుపల్లి మురళి, దేవి రెడ్యానాయక్, నాయకులు మోముల రాజ్ కుమార్, రెడ్యానాయక్, అసిబ్, శ్రీనివాస్ ముదిరాజ్, సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ ఇర్ఫాన్, కాంట్రాక్టర్లు యూనిస్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ ద్వారా ప్రజలకు మంచి మేలు జరుగుతుంది

**– పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) వికారాబాద్ మున్సిపల్ లోని కొత్తగడి లో నూతన మీ సేవ కేంద్రన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈసందర్భంగా కొత్తగడి లో మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయడం వళ్ళ ప్రజలకు చాలా మేలు జరుగుతుందని ఈ సదుపాయాన్ని ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మురళి, నాయకులు రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్,మిర్యానం సురేష్,ఉస్మాన్ శంకర్,నాగేష్,రాజు, జావీద్, తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల త్యాగాలను మరువలేము

**– జెండాఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర**









(కనిగిరి అక్టోబర్ 21 జనంరిపోర్టర్ ) అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం కనిగిరి పట్టణంలో విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కనిగిరి పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని పురవీదులగుండసాగింది. ముందుగా సిఐ ఖాజావలి ఆధ్వర్యంలో అమరవీరులైన పోలీసులకు నివాళులులర్పించారు.అనంతరం ర్యాలీని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి జెండాఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్ఐ టి. శ్రీరాంతోపాటు కనిగిరి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో.

**– 3వ.డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజి ల శంకుస్థాపన కార్యక్రమం...**

**– ఎస్ డి ఎఫ్ నిధులు ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయింపు....**



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 21. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎస్ డి ఎఫ్ నిధులతో ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని లో భాగంగా మూడవ డివిజన్లో లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి, సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు. 3వ. డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, కిషన్ రెడ్డి అద్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అన్న, ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంతల రాజేష్ మాట్లాడుతూ. రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది, గోదావరిఖనికి గుండెకాయ అయినా ఎన్టిపిసి లోని ప్రతి ఒక్క డివిజన్లో రోడ్డు వెడల్పు, అండర్ గ్రౌండ్ వైరింగ్, చేయడానికి మన ఎమ్మెల్యే కంకణం కట్టుకున్నారని, గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 1%ఇ%800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ కే దక్కుతుంది.స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి, స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారనీ అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,నాయకులు ఈదునూరి రవి, అల్లి శంకర్, అబ్బాస్, సలీం, లింగమూర్తి, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు కుక్క శ్రీనివాస్, వీధి పెద్దలు, భగవాన్ యూత్ సభ్యులు, బస్తివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి, వారి సేవలను

# గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది..!!

**– వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఐఏఎస్..!!**

**– దేశ అభివృద్ధిలో శాంతి భద్రతలు చాలా ముఖ్యం జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యలయం లోని పరేడ్ గ్రౌండ్స్ లో స్మృతి పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఐఏఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ ఆవరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 రోజున పోలీస్ సంస్మరణ దినోత్సవం జరుపుకుంటాం. పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పండుగల పూట కూడా విధినిర్వహనాలలో పాల్గొంటారు. పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, తమ ప్రశాంతతను కోల్పోయి కూడా సేవలందిస్తున్నందుకు గర్వించాలన్నారు.దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నపుడే ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉ ంటారన్నారు. దేశ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ మంచి సేవలు అందిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, వారి కుటుంబలకు ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు విరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేస్తూ, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం జరపడం జరుగుతుంది. ఈ సంధర్భంగా జిల్లాలో పది రోజుల పాటుగా పోలీస్ స్టేషన్ లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు, విధ్యార్థులు,ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని, దేశ ఆంతర్గత భద్రతలో ఇప్పటికే ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి శాంతి భద్రతలను కాపాడటం జరిగింది. దేశంలో ప్రజల సంరక్షణ కొరకు 01.09.2023 నుండి 31.08.2024 మధ్య కాలంలో 214 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. ఎంతో మంది పోలీస్ అధికారులు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రాణ త్యాగాలు చేయడం జరిగింది అని గుర్తుచేశారు. మనదేశంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామన్నారు. ఇందుకు దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని,దేశం కోడం ప్రాణాలు అర్పించిన అమరుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి పేర్లను గుర్తుచేసుకొని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి, వారిఆత్మశాంతికి ,అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ట్రైనీ కలెక్టర్ ఉ మా హారతి , అదనపులు కలెక్టర్ సుధీర్ , లింగ్య నాయక్, జిల్లా అదనపు ఎస్పీలు .రవీందర్ రెడ్డి , మురళీధర్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 21** చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో కరీంనగర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ అన్నారు.ఆయన మాట్లాడుతూ.... పిల్లల ఉజ్వల భవిష్యత్తులో డ్రగ్స్ ఆటంకంగా మారుతుందని, చాలామంది విద్యార్థి దశలోనే గంజాయి కి బానిసలు అవుతున్నారని, తద్వారా వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అందరిచే డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమీరి శెట్టి రత్నాకర్ రెడ్డి , ఐసీపీస్ నుండి కవిత, పరివర్తన నుండి మాలతి, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.




## అమరచింతలో ఎస్ బి ఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా చైర్మన్ కు బిజెపి వినతి




**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 21 జనం రిపోర్టర్** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో భారతీయ స్టేట్ బ్యాంకు ను ఏర్పాటు చేయాలని ఎస్బిఐ ఆల్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ని అమరచింత బిజెపి నాయకులు సోమవారం కోరారు. ఆల్ ఇండియా చైర్మన్ వనపర్తి జిల్లా కేంద్రానికి రాగా బిజెపి రాష్ట్ర నాయకులు ఎం రాజు నగరశాఖ అధ్యక్షుడు క్యామ భాస్కర్ విజయ యాదవ్ ఆయనను కలిశారు. అమరచింత పట్టణంలో కేవలం ఒకే ఒక్క యూనియన్ బ్యాంక్ ఉండడం వల్ల కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైర్మన్ కు తెలిపారు. యూనియన్ బ్యాంకు లో దాదాపు 405 వేల పైచిలుకు ఖాతాలు ఉన్నందువలన ఖాతాదారుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని చైర్మన్ కు తెలిపారు. అమరచింత మున్సిపాలిటీ గా ఏర్పడి ఇప్పటికి ఐదు సంవత్సరాలు కావస్తుందని అయినప్పటికీ ఒకే ఒక్క బ్యాంకుతో నెట్టుకొస్తున్నామని తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంకు ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారులకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. బ్యాంకు ఏర్పాటుకు సహకరించాలని చైర్మన్ కు నాయకులు తెలిపారు. పట్టణంలో ఎస్బిఐ బ్యాంకు ను ఏర్పాటు చేసేందుకు చైర్మన్ సుముకుత వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**

# పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్











రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 21.సోమవారం రామగుండం కమిషనరేట్ రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా, ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల కలెక్టర్ దీపక్ , పెద్దపల్లి డీసీపీ చేతన పోలీస్ గౌరవందనం తీసుకుని, వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ, వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి సీపీ , మంచిర్యాల కలెక్టర్ , పెద్దపల్లి డీసీపీ , పోలీస్, ఇతర అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుంది, 1959 అక్టోబరు 21న. భారత్, చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయి. ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అమరులయ్యారు. భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది, ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న. సమావేశ మయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు. వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి, ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21ని. పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటు అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అని వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర. మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం. శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి, తమ ప్రాణాలను పణంగా పెట్టారు. పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం.

త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తాం అని, అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు. సంస్మరణ దినోత్సవం రోజున పోలీస్ అమరవీరుల పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. ఈకార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐ లు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వ్డ్ ఇన్స్పెక్టర్స్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం , ఎఐ అశోక్ కుమార్, ఎఆర్ , సివిల్, వివిధ వింగ్స్, సీపీఓ సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి, వారి సేవలను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది

**-జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఐఏఎస్..!!**
**- జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్ ) పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యలయం లోని పరేడ్ గ్రౌండ్స్ లో స్మృతి పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఐఏఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ ఆవరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 రోజున పోలీస్ సంస్మరణ దినోత్సవం జరుపుకుంటాం. పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పండుగల పూట కూడా విధినిర్వహనాలలో పాల్గొంటారు. పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, తమ ప్రశాంతతను కోల్పోయి కూడా సేవలందిస్తున్నందుకు గర్వించాలన్నారు.దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నపుడే ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉంటారన్నారు. దేశ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకునే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ మంచి సేవలు అందిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, వారి కుటుంబలకు ప్రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు విరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తు చేస్తూ, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం జరపడం జరుగుతుంది. ఈ సంధర్భంగా జిల్లాలో పది రోజుల పాటుగా పోలీస్ స్టేషన్ లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు, విధ్యార్థులు,ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని, దేశ ఆంతర్గత భద్రతలో ఇప్పటికే ఎంతో మంది పోలీసులు విధి



నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి శాంతి భద్రతలను కాపాడటం జరిగింది. దేశంలో ప్రజల సంరక్షణ కొరకు 01.09.2023 నుండి 31.08.2024 మధ్య కాలంలో 214 మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. ఎంతో మంది పోలీస్ అధికారులు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రాణ త్యాగాలు చేయడం జరిగింది అని గుర్తుచేశారు. మనదేశంలో శాంతిభద్రతలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నామన్నారు. ఇందుకు దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని,దేశం కోడం ప్రాణాలు అర్పించిన అమరుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి పేర్లను గుర్తుచేసుకొని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి, వారి ఆత్మశాంతికి ,అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అదనపులు కలెక్టర్ లింగ్య నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా ఎస్పీలు రవీందర్ రెడ్డి , మురళీధర్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు...!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం రిపోర్టర్) సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ , సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వాసు చంద్ర ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ , ఎన్నికల విబాగం సుపరింతెన్డేంట్ నహామాత్ హలి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా 3వ. మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ....



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 21.సోమవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నవంబర్ 23,24-2024 తేదీలలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)-సిపిఐఎం జిల్లా మూడవ మహాసభలను, జయప్రదం చేయడానికి ఏర్పాటుచేసిన మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం విడుదల చేయడం జరిగింది. కరపత్రం ఆవిష్కరణ అనంతరం ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పార్టీ మూడవ మహాసభలను ఎన్టిపిసి ప్రాంతంలో మొదటిసారిగా నిర్వహించడం జరుగుతుంది. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతుంది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై నికరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీని ప్రజలు, శ్రేయోభిలాషులు, కార్మికులు, కర్షకులు, దాతలు అందరూ ఆదరించి తమ వంతు ఆర్థిక హార్దిక సహాయ సహకారాలను అందించి, ఈ మహాసభలను జయప్రదం చేయడానికి తోడ్పాటును అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం రామాచారి, కోశాధికారి ఎన్ బిక్షపతి, చీఫ్ పాట్రన్ గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు తుంగపిండి మల్లేష్, నాయకులు అక్కపాక శంకర్, తోట రవీందర్, కిషన్ నాయక్, కృష్ణారెడ్డి, బక్కారెడ్డి,గుంటి నాగభూషణం, కాంపే పల్లి మల్లేష్ తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి
- అకాల వర్షాలకు జాగ్రత్తగా ఉండాలి
- మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన
- ఎస్ఐ మాధవరావు

(హనుమంతునిపాడు అక్టోబర్ 21 జనంరిపోర్టర్ ) గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కే.మాధవ రావు అన్నారు.సోమవారం మండలంలోని హనుమంతునిపాడు, ఉమ్మనపల్లి, హనుమంతాపురం, నందనవనం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు తెలపాలన్నారు. గ్రామాలలో కోడిపందాలు, పేకాటవంటి వాటిపై పూర్తిగా నిషేధం ఉన్నదని చట్టానికి విరుద్ధంగా అవి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల అకాల వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అవసరమైతే బయటకు రావాలని లేకపోతే ఇంటి వద్దే ఉండాలని



సూచించారు. వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషిచెయ్యాలన్నారు. ఈకార్యక్రమాలలో పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చింతపండు ఎక్కువగా ఉపయోగిస్తున్నారా!



చింతపండు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తడంతో పాటు వాంతులు విరోచనాలు అయ్యే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

భారతీయుల వంట గదిలో ఉండే వాటిలో చింతపండు తప్పనిసరి. ప్రతి ఒక్కరి వంట గదిలో చింతపండు తప్పనిసరిగా ఉంటుంది. ఈ చింతపండును ఎన్నో రకాల కూరల్లో కూడా ఉపయోగిస్తూ ఉంటారు. చింతపండు తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. చింతపండు వల్ల అనేక లాభాలు కూడా ఉన్నాయి. అలా అని చింత పండు ఎక్కువగా తినడం అసలు మంచిది కాదు. కొందరు కూరల్లో అలాగే మిగతా వాటిలో చింతపండును ఎక్కువగా వినియోగిస్తూ ఉంటారు. మరి చింతపండు ఎక్కువగా తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చింతపండులో టార్టారిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సక్సినిక్ యాసిడ్, పెక్టిన్, టానిన్లు, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, గ్లైకోసైడ్లు ఉంటాయి. అయితే రోజు 10 గ్రాముల చింతపండు తీసుకోవడం సురక్షితం అని చెప్తున్నారు. ఇంతకన్నా తక్కువ పరిమాణంలో తీసుకున్నా మంచిదేనట. చింతపండు ఎక్కువగా తీసుకుంటే అనేక సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చింతపండు ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాల యొక్క నిర్మాణం దెబ్బతింటుందట. అదేవిధంగా పళ్ళ పై ఉండే ఎనామిలో దెబ్బతిని పళ్ళు బలహీనంగా మారతాయని చెబుతున్నారు. చింతపండులో టానిన్ లతో సహా అనేక సమ్మేళనాలు ఉంటాయి. వీటిని జీర్ణం చేసుకోవడం కొంచెం కష్టం. అధిక పరిమాణంలో చింతపండు తీసుకుంటే, కడుపు, జీర్ణశయాంతర ప్రేగులలో యాసిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది గ్యాస్, యాసిడ్ రిఫ్లక్స్, ఇతర కడుపు సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. చింతపండును అధిక మోతాదులో తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయట. మైకం, బలహీనత ఆవహిస్తాయి.

గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ఇప్పటికే మందులు వాడుతున్న వారు చింతపండు తీసుకోవడం అంతమంచిది కాదు. అలాగే గర్భధారణ సమయంలో చింతపండుకు దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు. ఎందుకంటే గర్భిణీ స్త్రీలు చింతపండు ఎక్కువగా తీసుకోవడం అంత మంచిది కాదట. దీన్ని ఎక్కువగా తింటే శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కడుపులో పెరుగుతున్న శిశువుపై ప్రభావం చూపుతుందట. అంతేకాదు పాలిచ్చే తల్లులు కూడా చింతపండు తినకూడదని చెబుతున్నారు.

## నిద్రలేచిన వెంటనే తలనొప్పి వస్తే కారణాలు!



తలనొప్పి చాలా మందికి దీర్ఘకాలిక సమస్య. కొందరు తలనొప్పితో ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అంటే వారికి అంత తీవ్రమైన తలనొప్పి. తలనొప్పికి కారణాలను పరిశీలిస్తే, జీవనశైలిలో చాలా తప్పులు ఉన్నాయి. అంటే రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడం, రోజూ పడుకునే ముందు కాఫీ లేదా ఆల్కహాల్ తాగడం. అంతే కాకుండా జన్యుపరమైన కారణాలతో పాటు అనేక ఇతర సమస్యల వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం, ఈ కథనంలో, ఉదయం తలనొప్పి ఎందుకు వస్తుంది , దానిని ఎలా నిర్వహించాలో వివరించబడింది. నిద్ర సరిగా పట్టడం లేదు: ఉదయం నిద్రలేచిన వెంటనే మీకు తలనొప్పి వస్తే, అది నిద్రలేమి లేదా నిద్రలో తరచుగా మేల్కొనడం వల్ల కావచ్చు. కొందరికి రోజూ ఒకే సమయానికి పడుకునే అలవాటు ఉంటుంది. ఈ టైం మానేసి మార్చుకుంటే ఉదయం లేవగానే తలనొప్పి వస్తుంది. చాలా మందిలో శ్వాస తీసుకోవడం కొన్ని సెకన్ల పాటు ఆగిపోయి, పడుకున్నప్పుడు మళ్లీ ప్రారంభమవుతుంది అని మీరు గమనించి ఉండవచ్చు. ఇది సహజంగా శరీరంలో ఆక్సిజన్ కొరతకు కారణమవుతుంది , ఇది ఉదయం నిద్రలేచిన వెంటనే మైగ్రేన్ తలనొప్పికి దారితీస్తుంది. డీహైడ్రేషన్: మన శరీరంలో నీటి శాతం లేనప్పుడు, ఉదయాన్నే తలనొప్పి వస్తుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు, మన శరీరం చెమట రూపంలో శరీరంలోని నీటి శాతాన్ని కోల్పోతుంది. ఇది ఉదయం నిర్జలీకరణానికి దారితీస్తుంది. శరీరంలో సరైన , తగినంత నీరు లేకుంటే, ఇది ఉదయం తలనొప్పికి దారితీస్తుంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగడం మంచిది. ఇది ఉదయాన్నే తలనొప్పిని నివారిస్తుంది. పళ్ళు కొరుకుతూ: కొందరికి రాత్రి పడుకునేటప్పుడు పళ్ళు కొరికే అలవాటు ఉంటుంది . దీనినే బ్రక్సిజం అంటారు. ఇది మన దవడ దంతాలు , తలపై ఒత్తిడిని సృష్టిస్తుంది , తలనొప్పికి కారణమవుతుంది.

# పైనాపిల్ తింటే క్యాన్సర్ రాదా!



పైనాపిల్.. పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే తినే పండ్లలో పైనాపిల్ కూడా ఒకటి. పైనాపిల్ కాస్త తీయగా కాస్త పుల్ల పుల్లగా ఉంటుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే. వీటిని తినడానికి చాలా వరకు ఇష్టపడుతూ ఉంటారు.. అన్ని సీజన్ లలో మనకు ఈ పైనాపిల్ లభిస్తూ ఉంటుంది. ఇకపోతే పైనాపిల్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇది జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడంలో సహాయపడుతుంది. ఇది జుట్టు రాలడం తగ్గించడంలో సహాయపడుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్ట కుండా కాపాడుతుంది. ఆడవారికైతే నెలసరి సక్రమంగా వచ్చేందుకు తోడ్పడుతుంది. అయితే పైనాపిల్ తింటే క్యాన్సర్ రాదని చాలామంది అంటూ ఉంటారు. ఈ విషయం గురించి వైద్యులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పండిన పైనాపిల్ పండును తింటుంటే పళ్ళ నుండి రక్తం కారే స్కర్వే వ్యాధి రాకుండా రక్షణ కలిగిస్తుందట. పూర్తిగా పండని పైనాపిల్ రసం తీసుకుంటే కడుపులో పురుగులు చచ్చిపోతాయట. జ్వరం, కామెర్ల వంటి అనారోగ్యాలలో ఉన్న వారికి పైనాపిల్ జ్యూస్ తాగించటం ఎంతో మంచిదనీ వైద్యులు చెబుతున్నారు. పైనాపిల్ రసాన్ని ముఖానికి రాసుకుని మర్థన చేస్తే ముఖ చర్మం కోమలంగా, అందంగా మారుతుందట. ఈ పండులోని ఎంజైములు ముఖ చర్మంలో నశించిన కణాలను తొలగిస్తాయట. అంతే కాకుండా నల్లటి మచ్చలను తొలగిస్తుందనీ చెబుతున్నారు. అలాగే ఈ పైనాపిల్ లోని ఎంజైమ్స్ వాపులను, నాసికా సంబంధమైన వ్యాధులను, టైఫాయిడ్ ని ఉపశమనం చేస్తుంది. పచ్చి పైనాపిల్ రసాన్ని తెగిన గాయాలపై వేస్తే రక్తస్రావం అరికడుతుందట. పైనాపిల్ రసాన్ని పచ్చకామెర్ల వ్యాధి, కాలేయ వ్యాధులు ఉన్నవారు ప్రతిరోజు ఈ రసాన్ని తాగితే మంచి ఫలితాలన్ని ఇస్తుందని చెబుతున్నారు. పైనాపిల్ లో ఉన్న ఫైబర్ కంటెంట్ అనేది మలబద్ధకం తగ్గించడానికి సహాయపడుతుంది. పైనాపిల్ లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల కంటి సమస్యలు దరిచేరకుండా చూస్తుందట. ఇందులో బీటా కెరోటిన్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కంటి చూపు బాగుండటానికి ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# పిచ్చిఆకులు అనుకునేరు.. దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో జామకాయ ఒకటి. ఇది రుచిగా ఉండటంతోపాటు.. అనేక సమస్యలను దూరం చేస్తుంది. వీటిలోని పోషకాలు, విటమిన్లు మనల్ని ఆరోగ్యవంతంగా ఉంచడంలో సహాయపడతాయి..అయితే.. జామకాయతోపాటు.. దీని ఆకులు కూడా ఆరోగ్యానికి చాలా ఆరోగ్యకరమైనవి.. జామాకులు పలు సమస్యలను నివారించడంలో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు... ప్రధానంగా ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను నేరుగా నమలవచ్చు లేదా ఈ ఆకులను ఉపయోగించి తయారుచేసిన డికాక్షన్ ను కూడా తీసుకోవచ్చు. జామ ఆకులు ఎలాంటి వ్యాధులను నియంత్రించడానికి సహాయపడుతాయో తెలుసుకోండి..రక్తంలో చక్కెర నియంత్రణ: జామ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి.. దీనిలోని పోషకాలు.. చక్కెర స్థాయి పెరగకుండా చేస్తుంది. అంతేకాకుండా ఆహారం నుంచి కార్బోహైడ్రేట్ల శోషణను నియంత్రించడంలో సహాయపడుతుంది. చర్మం – జుట్టు ఆరోగ్యానికి మేలు : జామ ఆకులతో తయారు చేసిన డికాషన్ తాగడం వల్ల చర్మం, జుట్టు సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది చర్మం, జుట్టు ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.గుండె జబ్బులను నివారిస్తుంది: జామాకుల నీరు తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో బాగా సహాయపడుతుంది. గుండె జబ్బులను నివారించడంలో కూడా ఇది ప్రభావవంతమైన పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: శరీరంలో రోగనిరోధకశక్తితీ పెంచుకోవాలనుకుంటే మీరు జామాకుల వాటర్ తాగవచ్చు. ఇందులో విటమిన్ సి మంచి మొత్తంలో ఉంటుంది. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

## ఇదో అమృతఫలం..! ఆరోగ్య ప్రయోజనాలు...



ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో సమృద్ధిగా లభిస్తాయి. ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపర్చడం ద్వారా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. మలబద్ధకంతో బాధపడుతున్నవారు ఈ పండు తినడం చాలా మంచిది. ఆఫ్రికాట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది. ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు.ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్ పెంచి అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడేస్తాయి. ఆప్రికాట్లలో శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇందులోని యాంటీఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి. ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎతో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారిణిగా సహాయపడే కెరోటినాయిడ్స్, యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఆప్రికాట్లలో అధికంగా ఉన్నాయి. క్రమం తప్పకుండా ఆప్రికాట్లు తినడం ద్వారా క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చు. ఆప్రికాట్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు.

# రాత్రిళ్లు కీరదోస తినే వారికి అలర్ట్..



బరువు తగ్గాలనుకునే వారు తప్పనిసరిగా తీసుకునే ఆహారాల్లో కీర దోస ముఖ్యమైనది. కీర దోసలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని వివిధ ఖనిజాల లోపాన్ని పూరించడంలో కూడా కీర దోస చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.అయితే ఇది ఎంత ఉపయోగకరం అయినా.. వీటిని రాంగ్ టైంలో తినడం చాలా హానికరం. అందుకే పోషకాహార నిపుణులు సాధారణంగా రాత్రిపూట కీర దోసలను ఎక్కువగా తినకూడదని సలహా ఇస్తున్నారు.రాత్రిపూట కీర దోస తింటే జలుబు వస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ఈ ఆలోచన నిరాధారమైనది. అంతేకానీ రాత్రిపూట దోసకాయ తినకూడదని కాదు. దీన్ని మితంగా తీసుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదు.రాత్రిపూట దోసకాయ తినవద్దనడానికి ప్రధాన కారణం ఇందులోని పీచుపదార్థం. మధ్యాహ్నం-సాయంత్రం తర్వాత మన శారీరక శ్రమ తగ్గుతుంది. అందువల్ల రాత్రిళ్లు కీరదోస తింటే ఇందులోని పీచు పదార్థం సులభంగా జీర్ణం కాదు. ఫలితంగా, కడుపు ఉబ్బి, అపానవాయువు ఏర్పడుతుంది. నిద్ర కూడా పట్టదు.కాబట్టి పొట్ట సమస్యలుంటే కొన్ని రోజుల పాటు కీర దోస తినకపోవడమే మంచిది. ఇక దోసకాయను రెగ్యులర్ గా తినే అలవాటు ఉంటే.. మధ్యాహ్నం తినడం మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు.

## అధిక కొలెస్ట్రాల్ క్యాన్సర్‌కు కారణమా?

భారతదేశంలో కాలేయ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులు గతంలో కంటే ఇప్పుడు సర్వసాధారణమైపోతున్నాయి. కాలేయంలో క్యాన్సర్ కూడా ఉంది.చాలా సందర్భాలలో కాలేయ క్యాన్సర్ ఆలస్యంగా గుర్తించబడుతుంది. కాలేయ క్యాన్సర్‌లో అనేక రకాలు ఉన్నాయి. వీటిలో ఒకటి అత్యంత సాధారణరకం. ఈ క్యాన్సర్ ఫ్యాటీ లివర్ నుంచి మొదలవుతుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి చికిత్స చేయకుండా వదిలేస్తే, అది లివర్ సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. లివర్ సిర్రోసిస్ హెపాటోసెల్యులర్ కార్సినోమా లివర్ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కాలేయ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, క్రానిక్ హెపటైటిస్ లేదా ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నవారిలో హెపాటోసెల్లర్ కార్సినోమా అనేది కాలేయ క్యాన్సర్ అని నిపుణులు అంటున్నారు. చైనా లేదా ఆఫ్రికా వంటి ఇతర దేశాల కంటే భారతదేశంలో హెచ్‌సీసీ ప్రభావం తక్కువగా ఉంది. భారతదేశంలో హెచ్‌సిసి ప్రధానంగా హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) ఇన్‌ఫెక్షన్ వల్ల వస్తుంది. తర్వాత హెపటైటిస్ సి వస్తుంది. ఈ కాలేయ క్యాన్సర్ గురించి ప్రజలలో చాలా సమాచారం లేదు. దీని కారణంగా హెపాటోసెల్లర్ కార్సినోమా కాలేయ క్యాన్సర్ కేసులు చివరి దశలో కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో రోగి జీవితాన్ని కాపాడటం చాలా కష్టం అవుతుంది. ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని మణిపాల్ హాస్పిటల్‌లోని లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, రోబోటిక్ సర్జరీ విభాగంలో డాక్టర్ రాజీవ్ లోచన్ హెపాటోసెల్లర్ కార్సినోమా క్యాన్సర్ దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపించదని వివరించారు. హెపటైటిస్ బి లేదా సి ఇన్ఫెక్షన్ కాలేయాన్ని దెబ్బతీస్తుంది. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ – మెటబాలిజం-అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచవచ్చు.